నేడు 'ప్రజాపాలన'పై ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి సమీక్ష

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 25 : హనుమకొండ కలెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం 4 గంటలకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రజాపాలన కార్యక్రమంపై ఆరు జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క సమావేశానికి హాజరుకానున్నారు.

మంత్రి కొండా సురేఖను సన్మానిస్తున్న టీజీవో నేతలు

మంత్రి కొండా సురేఖను కలిసిన టీజీవో నేతలు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 25 : తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ అన్నమనేని జగన్మోహన్‌రావు ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖను సంఘం బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందేలా అహర్నిశలు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కిరణ్‌కుమార్‌గౌడ్, హనుమకొండ జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి అజహర్ షరీఫ్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేశ్‌కుమార్, ఆస్నాల శ్రీనివాస్, మాధవరెడ్డి, శ్రీధర్, సాయిరాజ్, సుధీర్, యజ్దాని, విక్రమ్ పాల్గొన్నారు.

సౌత్‌జోన్ పోటీలకు కేయూ జట్ల ఎంపిక

ఎంపికైన కేయూ ఖోఖో మహిళా జట్టు

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 25 : ఈ నెల 27 నుంచి 30 వరకు తమిళనాడులోని అంబేద్కర్ లా యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్(పురుషుల) టోర్నమెంట్‌కు కేయూ టీంను ఎంపిక చేసినట్లు విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే 27 నుంచి 30 వరకు మచిలీపట్నం కృష్ణ యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ టెన్నిస్ టోర్నమెంట్‌కు కేయూ టీంను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. 27 నుంచి 31 వరకు తిరుపతిలోని పద్మావతి మహిళా యూనివర్సిటీలో జరిగే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ వాలీబాల్ మహిళా టోర్నమెంట్‌కు కేయూ టీంను ఎంపిక చేశారు. ఈ నెల 26 నుంచి 30 వరకు తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో జరిగే ఖోఖో మహిళా టోర్నమెంట్‌కు టీఎంను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను వీసీ రమేశ్, రిజిస్ట్రార్ శ్రీనివాసరావు అభినందించారు.

కోటలో పర్యాటకుల సందడి

కోటలోని కీర్తి తోరణాలను వీక్షిస్తున్న పర్యాటకులు

ఖిలావరంగల్, డిసెంబర్ 25: ఓరుగల్లు కోటలో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి పర్యాటకులు కోటకు భారీగా తరలి వచ్చారు. దీంతో కోటలోని చారిత్రక, పర్యాటక ప్రాంతాల్లో ఎక్కడ చూసినా పర్యాటకులు కిక్కిరిసిపోయారు. కాకతీయుల కట్టడాలతో సెల్ఫీలు దిగారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, Manuguru Branch Rep. by its Branch Manager it is stated that **Madharapu Shiva Prasad** S/o. Veeranna, Aged : 42Years, **Occ :** Business, **R/o.** H.No.1-84,Chinnaboinapalle,Eturunagaram, Mandal, Warangal District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 3 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

ITEM NO. 1 : Open land bearing Bit No. 16 to an extent of 225.25 Sq.yards or 188.33 Sq. Meters out of Sy. No.311/B/2 (as per Dharani records Sy.No.311/B/2/2), Situated at Vasanthapur Village, Khila Warangal mandal, Warangal City and District, and is in the limits greater Warangal Municipal Corporation and within the Juridiction of the District Registrar Warangal and Sub Registrar Warangal Fort for having follwing boundaries : **EAST**: Land of Others, **WEST:** 30 feet wide Road, **NORTH:** Bit No. 17, **SOUTH**: Bit No. 15.

ITEM NO. 2 : Open land bearing Bit No. 17 to an extent of 222.49 Sq.yards or 186.02 Sq. Meters out of Sy. No.311/B/2 (as per Dharani records Sy.No.311/B/2/2), Situated at Vasanthapur Village, Khila Warangal mandal, Warangal City and District, and is in the limits greater Warangal Municipal Corporation and within the Juridiction of the District Registrar Warangal and Sub Registrar Warangal Fort for having follwing boundaries : **EAST**: Land of Others, **WEST:** 30 feet wide Road, **NORTH:** Bit No. 18, **SOUTH**: Bit No. 16.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem
Dt: 25.12.2023

నేడు ఆలయాల్లో దత్త జయంతి

పోచమ్మమైదాన్, డిసెంబర్ 25: దత్తాత్రేయస్వామి జయంతిని మంగళవారం మార్గశిర మాసం పౌర్ణమి మంగళవారం పలు ఆలయాల్లో వైభవంగా నిర్వహించనున్నారు. బ్రహ్మ, విష్ణు, శివుడుల ఏక రూపమైన దత్తస్వామి జగత్తులో గురువులందరికీ గురువు. నువ్వుల నూనెతో స్వామి వారికి అభిషేకం చేస్తారు. ఈ నేపథ్యంలో ములుగు రోడ్డులోని దత్తక్షేత్రంలో విశేషంగా పూజలు నిర్వహిస్తారు. ఉదయం 9గంటలకు దత్త హోమం, పూర్ణాహుతి, ఆలయంలో కొలువై ఉన్న వరద దత్తస్వామికి అర్చకులు సుగంధ ద్రవ్యాలతో తైలాభిషేకం, ఆవుపాలతో అభిషేకం చేస్తారు. మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ, భక్తులకు అన్నదానం ఉంటుందని తెలిపారు. భక్తులు దత్త దర్శనం చేసుకోవాలని ట్రస్ట్ సభ్యుడు వైవీ వామన్‌రావు కోరారు.



కాజీపేట : ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

కాశీబుగ్గ : మాజీ ఎమ్మెల్యే నరేందర్‌ను సన్మానిస్తున్న చర్చి నిర్వాహకులు

గిర్మాజీపేట : చర్చిలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

- చర్చిల్లో క్రైస్తవుల ప్రత్యేక ప్రార్థనలు
- పలు చోట్ల హాజరైన ప్రముఖులు

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 25 : క్రిస్మస్ వేడుకలను వరంగల్, హనుమకొండ జిల్లాల వ్యాప్తంగా సోమవారం ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరంలో క్రిస్మస్ వేడుకలకు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి-వినయరాణి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రేమ కలిగి జీవించాలన్నారు. కార్యక్రమాల్లో క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరం నిర్వాహకుడు సంగాల పాల్సన్‌రాజ్, పంతులు కమలాకర్, సంఘ పెద్దలు ప్రవీణ్, విల్సన్, చిరంజీవి, సుధాకర్, రాజన్‌బాబు పాల్గొన్నారు. అలాగే, కాజీపేట రహ్మత్‌నగర్‌లోని తెలుగు బాప్టిస్టు చర్చిలో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పాలనలో నగరాన్ని అధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. పాస్టర్ అయ్యాల దానం, బీఆర్ఎస్ నాయకులు సురేశ్‌కుమార్, మిట్టపల్లి రవీందర్, కాంట్రాక్టర్ బోళ్ల కుమార్ పాల్గొన్నారు. కాగా, కాజీపేటలోని రైల్వే శ్రీధర్మ శాస్త్ర ఆలయాన్ని కూడా చీఫ్‌విప్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమకొండ సెంటినరీ బాప్టిస్ట్ చర్చి(సీబీసీ)లో పాస్టర్ నిరంజన్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎంపీ దయాకర్ దంపతులు, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, జడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్‌ఖాన్ పాల్గొని ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. యువత చర్చి వద్ద సెల్ఫీలు దిగుతూ సందడి చేశారు. అనంతరం ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఫాతిమానగర్ చర్చిలో వరంగల్ పీఠాధిపతి బిషప్ ఉడముల బాల, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, చర్చి ప్రెసిడెంట్ దయాసాగర్ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. న్యూశాయంపేట జంక్షన్‌లోని హెర్మోన్ చర్చి సంఘ పాస్టర్ రాము వడ్నాల ఆధ్వర్యంలో, హంటర్‌రోడ్డులోని కల్వరి టెంపుల్ వ్యవస్థాపకుడు సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రంగంపేటలోని ఎవాన్జిలికల్ బాప్టిస్ట్ చర్చిలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు. పరకాల పట్టణంలోని సీఎస్ఐ చర్చి, వెల్లంపల్లి, నడికూడ మండలంలోని రాయపర్తి, నర్సక్కపల్లి, పులిగిల్ల తదితర గ్రామాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో రేవూరి పాల్గొన్నారు. పాస్టర్లతో కలిసి కేక్ కట్ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు మడికొండ శ్రీను, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి పాల్గొన్నారు. నగరంలోని 18వ డివిజన్ లేబర్‌కాలనీలోని సీబీసీ చర్చి, సెంటినరీ ట్రినిటీ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. కేక్ కిట్ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నల్లబెల్లిలోని సీఎస్ఐ చర్చితోపాటు చెన్నారావుపేట మండలం పాత ముగ్ధంపురం, తిమ్మరాయిన్‌పహాడ్‌లోని పునీతరాయప్ప చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామస్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పర్వతగిరి మండలం ఏనుగల్లులోని బాప్టిస్ట్ చర్చి, వర్ధన్నపేట పట్టణంలోని చాల్సీడేనా ప్రార్థనా మందిరంతో ఐనవోలు మండలం కక్కిరాలపల్లిలోని చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల తర్వాత కేక్ కట్ చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ధర్మసాగర్ : కరుణాపురం క్రీస్తుజ్యోతి ప్రార్థనా మందిరంలో మాట్లాడుతున్న స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నర్సంపేట: సీఎస్ఐ చర్చిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

వరంగల్ : రంగంపేట చర్చిలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

పరకాల : పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

చెన్నారావుపేట: ఎమ్మెల్యే మాధవరెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న తిమ్మరాయిన్ పహాడ్ గ్రామస్తులు

వర్ధన్నపేట: చర్చిలో క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

28 నుంచి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం

- పకడ్బందీగా నిర్వహణకు చర్యలు
- అధికారుల సమావేశంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 25: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని, జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు పాలన చేరువ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపడుతున్నదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా నిర్ణీత కాలవ్యవధిలో సంక్షేమ పథకాలు, 6 గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. వివిధ శాఖల అధికారులు రోజూ ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షిఫ్టులలో సభలు నిర్వహించాలన్నారు. ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ఉండేలా చూసుకోవాలన్నారు. దరఖాస్తులను ప్రజలకు అందజేసి వాటిని నింపడానికి తగిన ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజాపాలన కార్యక్రమానికి ఒక రోజు ముందు ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపల్ వార్డుల్లో దండోరా వేయాలన్నారు. మహిళల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. గ్రామసభల వద్ద మౌలిక వసతులను కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధికాగుప్తా, మహేందర్‌జీ, డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్, డీపీవో జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

15 క్వింటాళ్ల బెల్లం, 3క్వింటాళ్ల పటిక పట్టివేత

చెన్నారావుపేట, డిసెంబర్ 25: అక్రమంగా తరలిస్తున్న 15 క్వింటాళ్ల బెల్లం, 3 క్వింటాళ్ల పటికను పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం.. సోమవారం నర్సంపేట-నెక్కొండ రోడ్డులో పెట్రోలింగ్ చేస్తుండగా అమీన్‌పేట శివారులో బొలేరోను ఆపి తనిఖీ చేశారు. 50 బ్యాగుల్లో 15క్వింటాళ్ల బెల్లం, 3 క్వింటాళ్ల పటికను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న చింతల తండాకు చెందిన బానోత్ జుమ్మిలాల్, బొలేరో డ్రైవర్ రియాజ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మతిస్థిమితం లేని వృద్ధుడి చేరదీత

వృద్ధుడికి కటింగ్ చేస్తున్న సహృదయ ఆశ్రమ నిర్వాహకురాలు యాకూబీ

కాజీపేట, డిసెంబర్ 25 : మతిస్థిమితం లేకుండా పట్టణంలో తిరుగుతున్న అనాథ వృద్ధుడిని ప్రశాంత్‌నగర్‌లోని సహృదయ వృద్ధాశ్రమం చేరదీసింది. నిట్ సమీపంతో ఓ వృద్ధుడు తిరుగుతున్నట్లు స్థానికులు సమాచారం అందించారు. దీంతో అక్కడికి వెళ్లి బెంగాల్‌కు చెందిన వృద్ధుడిని నిర్వాహకురాలు యాకూబీ ఆశ్రమానికి తరలించారు. స్నానం, కటింగ్ చేయించి, వైద్య పరీక్షలు నిర్వహించారు.

పబ్లిక్ గార్డెన్‌లో బాలికపై సైకో దాడి

సుబేదారి/హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 25 : హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌కు ఆదివారం వచ్చిన పదేళ్ల బాలికపై సైకో ఆదివారం దాడికి పాల్పడ్డాడు. హనుమకొండ ఎస్సై సందీప్ కథనం ప్రకారం.. గుండ్ల సింగారంలో నివసిస్తూ కూరగాయాలు విక్రయించి జీవిస్తున్న వృద్ధురాలి ఇంటికి క్రిస్మస్ సెలవులకు మనుమరాలు వచ్చింది. ఆదివారం ఇద్దరూ హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌కు వచ్చింది. ఇక్కడి వాటర్ ట్యాంక్ వద్దకు ముఖం, చేతులు కడుక్కునేందుకు బాలిక వాటర్ బాటిల్‌తో ఒంటరిగా వెళ్లింది. అక్కడ సైకో బాలిక నోరు మూసి కిడ్నాప్‌నకు యత్నించాడు. దీంతో బాటిల్‌లో అతడిని కొట్టి గట్టిగా అరవడంతో స్థానికులు గమనించి సైకోను పట్టుకొని దేహశుద్ధి చేశారు. బాలిక అమ్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దర్యాప్తులో సైకో భద్రాచలానికి చెందిన చిన్నింటి సతీశ్‌గా గుర్తించినట్లు పేర్కొన్నారు.

మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, డిసెంబర్ 25 : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కేక్ కట్ చేశారు. 10వ డివిజన్‌లో బీజేపీ అధ్యక్షుడు ఎడెల్లి ఎల్లారెడ్డి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి విజయరామారావు, ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్‌రెడ్డి, దేశిని సదానందం గౌడ్ పాల్గొన్నారు. వర్ధన్నపేటలో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, చీటూరి అశోక్, గాడిపెల్లి రాజేశ్వర్ పాల్గొన్నారు. చెన్నారావుపేట బస్టాండ్ సెంటర్‌లో వనపర్తి మల్లయ్య, దామెరుప్పుల రాజశేఖర్‌కేక్ కట్ చేశారు. కాశీబుగ్గ నాలుగు సింహాల కూడలి వద్ద వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ వల్లాల వెంకటరమణ, సముద్రాల పరమేశ్వర్, సిద్దోజు శ్రీనివాస్, గుర్రపు సత్యనారాయణ, మేరుగు ప్రకాశ్, గడల కుమార్‌యాదవ్ పాల్గొన్నారు. కుసుమ సతీశ్ ఆధ్వర్యంలో ఉర్సు చెట్లవారిగడ్డ వద్ద నివాళులర్పించారు. మాచర్ల చెన్నారావు, దీన్‌దయాల్, ఆకుతోట రాజు, గోనె రాజయ్య, రాజు పాల్గొన్నారు. కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ఆధ్వర్యంలో హసన్‌పర్తిలో వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

మానసిక దివ్యాంగులకు స్వీట్లను తినిపిస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

హౌజ్ ఆఫ్ జాయ్‌లో క్రిస్మస్ వేడుకలు

పాల్గొన్న సీపీ అంబర్ కిశోర్ ఝా

కాజీపేట, డిసెంబర్ 25 : ఫాతిమా నగర్‌లోని హౌజ్ ఆఫ్ జాయ్ వసతి గృహంలో సోమవారం రాత్రి జరిగిన క్రిస్మస్ వేడుకల్లో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పాల్గొన్నారు. సీపీ మానసిక దివ్యాంగులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. దివ్యాంగులకు స్వీట్లు తినిపించి, పండ్లను పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వసతి గృహంలో మానసిక దివ్యాంగులకు నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ డేవిడ్ రాజ్, సీఐ సార్ల రాజు, ఎస్సై లలిత పాల్గొన్నారు.

తహసీల్దార్స్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షుడిగా ఇక్బాల్

మహ్మద్ ఇక్బాల్

విక్రమ్‌కుమార్

పోచమ్మమైదాన్, డిసెంబర్ 25: తెలంగాణ తహసీల్దార్స్ అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షుడిగా వరంగల్ తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అయినవోలు తహసీల్దార్ కే విక్రమ్‌కుమార్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన రాష్ట్ర సంఘం ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాకు తగిన ప్రాతినిధ్యం కల్పించారు. రాష్ట్ర నాయకుడు లచ్చిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా రాములు, సెక్రటరీగా పూల్‌సింగ్, పాక రమేశ్‌ను నియమించారు.

వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

కరీమాబాద్/ఖిలావరంగల్/నల్లబెల్లి, డిసెంబర్ 25: 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ స్వాముల శరణు ఘోష మార్మోగింది. కరీమాబాద్‌లోని సీతారామచంద్ర స్వామి ఆలయం (రామస్వామి గుడి) ఆవరణలో సోమవారం అయ్యప్పస్వామి పడిపూజ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు చేసిన భజన, కీర్తనలతో ఈ ప్రాంతమంతా భక్తిపారవశ్యంతో పులకించింది. ఏటా అయ్యప్పస్వామి పడిపూజ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంత్రి కొండా సురేఖ పడిపూజలో పాల్గొన్నారు. నిర్వాహకులు అన్నదానం చేశారు. ఖిలావరంగల్ పడమర కోటలో సాగర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ చేశారు. నగర సంకీర్తన, పల్లకోత్సవం కోట పురవీధుల్లో నిర్వహించారు. మంత్రి కొండా సురేఖ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు గజ్జెల శ్యాం, రవీందర్, సారంగపాణి, శామంతుల శ్రీనివాస్, సంగరబోయిన చందర్ పాల్గొన్నారు. నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లికి చెందిన రాజుగుప్తా అయ్యప్పస్వామి మాలధారణ పూర్తి చేసుకున్న సందర్భంగా పడిపూజ నిర్వహించారు. బొట్ల నాగరాజు ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. చిమ్మని శ్రీనివాస్, గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తా, రాయసాబ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

భూక్యా రవీందర్(ఫైల్)

నర్సంపేట రూరల్, డిసెంబర్ 25: అనారోగ్యంతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన మండలంలోని మహేశ్వరం గ్రామ తండాలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మహేశ్వరం తండాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు భూక్యా రవీందర్(48) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. కొంతకాలంగా రవీందర్ అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులు పలు ఆస్పత్రుల్లో వైద్యం చేయించారు. సోమవారం అనారోగ్యం విషమించి మృతిచెందినట్లు వారు తెలిపారు. మృతుడికి భార్య జ్యోతి, కుమారుడు, కూతురు ఉంది.

చికిత్స పొందుతూ వ్యక్తి..

బుచ్చయ్య(ఫైల్)

ఐనవోలు, డిసెంబర్ 25: మండలంలోని పెరుమాండ్లగూడెంకు చెందిన వ్యక్తి దవాఖానలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఎస్సై నవీన్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన దుప్పెల్లి బుచ్చయ్య(57)కు ఏడాది క్రితమే పక్షవాతం వచ్చింది. ఈనెల 23న కాలుజారి కింద పడగా తలకు తీవ్ర గాయమైంది. చికిత్స కోసం కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. భార్య దుప్పెల్లి సుగుణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

బీజేపీ డివిజన్ అధ్యక్షుడు బూర సురేందర్ గౌడ్ సస్పెండ్

వరంగల్, డిసెంబర్ 25 : బీజేపీ నియమ, నిబంధనలు ఉల్లంఘించిన 55వ డివిజన్ అధ్యక్షుడు బూర సురేందర్ గౌడ్‌ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

ఖానాపురం, డిసెంబర్ 25: మండలంలోని కొత్తూరుకు చెందిన ఆంగోతు ద్వాలి అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందింది. కాగా కొత్తూరు తండాకు చెందిన ఎంప్లాయ్స్ యూనియన్ తరపున మృతుడి కుటుంబ సభ్యులకు 40 కిలోల బియ్యం అందించారు. జీవన్, శ్రీను, ఫకీర, రాజు, చందు, రవీందర్, కిషన్, అశోక్, రూప్‌సింగ్ పాల్గొన్నారు.

బోల్తా పడిన టాటా మ్యాజిక్ వాహనం

టాటా మ్యాజిక్ బోల్తా : ఏడుగురికి గాయాలు

ఎల్కతుర్తి, డిసెంబర్ 25 : ఎల్కతుర్తి శివారులో సోమవారం ప్రమాదవశాత్తు టాటా ఏస్ బోల్తా పడడంతో ఏడుగురికి గాయాలయ్యాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. దామెర మండలం ల్యాదెల్ల గ్రామానికి చెందిన వొల్లాజి లక్ష్మయ్య, సరోజన కుమారుడు రవి, అతడి భార్య శోభారాణి, అనిరుధ్, అన్సూ సిద్దార్థ హనుమకొండలో నివాసముంటున్నారు. పరకాలకు చెందిన వీరి బంధువులు సూత్రపు శ్రీనివాస్, రజిత, అఖిల, నిషాంత్‌తో కలిసి వేములవాడకు దైవ దర్శనానికి వెళ్లేందుకు టాటా ఏస్ కిరాయికి తీసుకున్నారు. సోమవారం వేములవాడకు వెళ్తుండగా, ఎల్కతుర్తి దాటిన తర్వాత పెట్రోల్‌పంపు సమీపంలో స్టీరింగ్ రాడ్ విరగింది. దీంతో వాహనం దూసుకెళ్లి పక్కనే ఉన్న చెట్టును ఢీకొట్టి బోల్తా పడడంతో వొల్లాజి లక్ష్మయ్య, రవి, శోభ, సరోజన, శ్రీనివాస్, రజిత, డ్రైవర్ గట్టయ్యకు గాయాలయ్యాయి. స్థానికులు గమ